## ఎమ్మెల్యే సబితారెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేతలు



మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డిని బుధవారం నగరంలోని ఆమె నివాసంలో బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి అంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట పార్టీ నాయకుడు చందు తదితరులున్నారు.

- షాబాద్, నవంబర్ 6

## ఉత్సవాలను విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే రంగారెడ్డి**

మంచాల, నవంబర్ 6: మండలం ఆరుట్ల గ్రామ సమీపంలో ఉన్న బుగ్గరామలింగేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. ఉత్సవాలు ఈ నెల 15నుంచి ప్రారంభం కానున్నందున ఏర్పాట్లపై బుధవారం మంచాల మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఎమ్మెల్యే నిర్వహించారు. స్నానాల కోసం నీటి సమస్య తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలని మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడవద్దని ఏఈతో పాటు సిబ్బందికి సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నిఘాను ఏర్పాటు చేసి, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. 10నిమిషాలకో ఆర్టీసీ బస్సును నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వైద్య శాఖ అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. సమావేశంలో ఆర్డీవో అనంతరెడ్డి, సహకార సంఘం చైర్మన్ హనుమంత్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి సుజాత, ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు, డీఈ అబ్బాస్, పాటు వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మంచాల, నవంబర్ 6: మండల పరిధిలోని లోయపల్లి, బోడకొండ, మంచాల గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి లాభాలు పొందాలని అన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ హనుమంత్‌రెడ్డి డైరెక్టర్లు రాంరెడ్డి, వెంకటేశ్, వేణుగోపాల్‌రావు, రవి, సహకార సంఘం బ్యాంకు సీఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి



మురుగునీటి ట్రంక్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య

తుర్కయాంజాల్, నవంబర్ 6: వార్డు పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి సహకారం అందిస్తానని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ అయిలయ్య అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలో రూ.1కోటితో నిర్మించనున్న ట్రంక్‌లైన్ పనులను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ భిక్షపతి, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



సర్టిఫికెట్ అందుకుంటున్న వైష్ణవి

మొయినాబాద్, నవంబర్ 6 : విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ మాలతీ అన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని తోలుకట్టా గ్రామంలో ఉన్న చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వైష్ణవి నగరంలోని సరూర్‌నగర్‌లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 68వ ఎస్‌జీఎఫ్ జిల్లా పోటీల్లో పాల్గొంది. అండర్ -14 విభాగంలో 100, 200 మీటర్ల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి బంగారు పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా వైష్ణవిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా సదర్ ఉత్సవాలు

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 6: మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలోని శ్రీరాధాకృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సదర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దున్నపోతులను ఊరేగిస్తూ అలరించారు. యాదవులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ బాలరాజుయాదవ్, నాయకులు దేవిడి వేణుగోపాల్‌రెడ్డి, యాదవ సంఘం ప్రతినిధులు కుమార్‌యాదవ్, జంగయ్యయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, అల్లాజీ యాదవ్ పాల్గొన్నారు.




సదర్ వేడుకలో పాల్గొన్న గొర్రెలు, మేకల పెంపకందారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ బాలరాజుయాదవ్ తదితరులు

# సర్వేకు ప్రతిఒక్కరూ సహకరించాలి

**సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**



మంచాల : సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

మంచాల, నవంబర్ 6: సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో 150మంది కుటుంబాలకు ఒక ఎన్యూమలేటర్‌కు సర్వే బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన సమగ్ర వివరాలను అధికారులు అడిగి నమోదు చేయనున్నట్లు చెప్పారు. వీటి ఆధారంగా బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లతో పాటు సంక్షేమ పథకాలు కూడా వారికి అందనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే ఫార్మాట్‌ను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజక వర్గ ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి సుజాత, ఎంపీడీవో బాలశంకర్, మంచాల, ఇబ్రహీంపట్నం తహసీల్దార్లు కేవీవీ ప్రసాద్‌రావు, సునీత, తుర్కయాంజాల్ కమిషనర్ బాలకిషన్, కొహెడ పండ్ల మార్కెట్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, డీసీపీ చైర్మన్ సత్తయ్య, పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మహిపాల్, మాజీ సర్పంచ్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, యాదయ్య, రమాకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**సమగ్ర కుటుంబ సర్వేతో సమన్యాయం**

కొత్తూరు : సమగ్ర కుటుంబ సర్వేతో సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండలంలోని తీగాపూర్‌లో సమగ్ర సర్వే కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు సమన్యాయం జరుగాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ అభిమతం అని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ప్రత్యేక అధికారి లీల, ఎండీపీవో అరుంధతి, ఎంఈవో అంగూర్, పంచాయతీ సెక్రెటరీ సురేందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మెండె కృష్ణ, నాయకులు శివశంకర్‌గౌడ్, సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్, అంబటి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



పెద్దఅంబర్‌పేటలో సర్వే తీరును పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీలత, మున్సిపల్ మేనేజర్ కిరణ్ తదితరులు

**కొత్తూరు మున్సిపాలిటీలో..**

కొత్తూరు మున్సిపాలిటీలో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్ బుధవారం ప్రారంభించారు. ఎనిమిదో వార్డులో ఇంటికి వెళ్లి సర్వేకు సంబంధించిన పోస్టర్లను అతికించి చైరపర్సన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్ నర్సింహగౌడ్, నాయకులు దేవేందర్‌యాదవ్ రాజేందర్‌గౌడ్, యాదయ్య, జనార్దన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రవణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**సర్వేపై అవగాహన సదస్సు**

షాద్‌నగర్ : షాద్‌నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్‌నగర్, కేశంపేట మండలం పోమాలపల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల శ్రేయస్సు కోసం కుల గణన చేపట్టిందని, అన్ని వర్గాల ప్రజలు సర్వేలో పాల్గొని తమ వివరాలను ప్రభుత్వానికి తెలుపాలని కోరారు. ఇందులో భాగంగానే సర్వే పూర్తిఅయిన నివాసాలకు స్వయంగా పోస్టర్లను అతికించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ నరేందర్, పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**లింగారెడ్డిగూడలో..**

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలంలోని లింగారెడ్డిగూడ గ్రామంలో బుధవారం సమగ్ర కుంటుంబ సర్వేను జిల్లాపరిషత్ సీఈవో కృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అశోక్, రంగంపల్లిసురేశ్, మల్లేశ్‌యాదవ్, గణేశ్, రమేశ్, చందు, హరికృష్ణ, దేవ, ధనంజయ, జంగయ్య, మల్లేశ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, మల్లేశ్, శివకుమార్, చందు పాల్గొన్నారు.

**సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

నందిగామ : మండల పరిధిలోని రంగాపూర్‌లో బుధవారం సమగ్ర కుటుంబ సర్వేను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుమతి, తహసీల్దార్ రాజేశ్వర్, వ్యవసాయ బ్యాంకు అధికారి సుధాకర్, ఎంపీడీవో సింగ్, ఏపీఎం యాదగిరి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాజగోపాల్, నాయకులు నర్సింహ, కృష్ణ, తులసీరామ్, కుమార్‌గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి, రాజూనాయక్, గోవర్దన్‌గౌడ్, జ్ఞానేశ్వర్, హనుమంతారావు, రవీందర్‌గౌడ్, జంగయ్య పాల్గొన్నారు.

**ఆమనగల్లు :** మండల పరిధి, మున్సిపాలిటీలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తున్నారు. ఈ సర్వేను మండల ప్రత్యేక అధికారి ఆదిలక్ష్మి, తహసీల్దార్ లలిత, ఎంపీడీవో కుసుమ మాధురి, మున్సిపల్ కమిషనర్ వసంత పర్యవేక్షించారు.

**చేవెళ్ల పట్టణ కేంద్రంలో..**

చేవెళ్లటౌన్ : చేవెళ్ల పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య పరిశీలించారు. కార్యక్రమంలో చేవెళ్ల పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, నరేందర్ రెడ్డి, ప్రవీణ తదితరులు ఉన్నారు.

**కడ్తాల్ :** మండల కేంద్రంలోని రైతు వేదికలో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంపై... మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులతో అధికారులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సర్వేకు 12 వేలకు పైగా ఇండ్లు గుర్తించామని, 110 మంది ఎన్యుమరేటర్లు, 9 మంది సూపర్‌వైజర్లను నియమించిన్నట్లు వివరించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి రామేశ్వరిదేవి, తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీవో సుజాత, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బీచ్యానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్ బాబా, రైతుబంధు సమితి మాజీ గ్రామాధ్యక్షుడు నర్సింహ పాల్గొన్నారు.

**మున్సిపాలిటీలో సాగిన సర్వే**

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీలో సమగ్ర కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైంది. మున్సిపాలిటీలో 26 వేల కుటుంబాలు ఉండగా.. 194 మంది అధికారులు సర్వే చేపడుతున్నారు. అన్నివార్డుల్లోనూ అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. పెద్దఅంబర్‌పేటలోని లక్ష్మారెడ్డిపాలెంలో సాగుతున్న సర్వేను ప్రత్యేకాధికారి డీఆర్‌డీఏ పీడీ శ్రీలత పరిశీలించారు. సర్వేను మున్సిపల్ అధికారులు పర్యవేక్షించారు.

**మాడ్గుల మండలంలో**

మాడ్గుల : మండలంలోని వివిధ గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టారు. గిరికొత్తపల్లి గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి సమగ్ర కుటుంబ సర్వే చేశారు.

**యాచారం :** మండలంలోని గున్‌గల్, గడ్డమల్లాయగూడ గ్రామాల్లో బుధవారం ఎంపీడీవో నరేందర్‌రెడ్డి పర్యటించి సర్వే తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీలత, సూపరింటెండెంట్ శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.



షాద్‌నగర్‌లోని పోమాలపల్లి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఆమనగల్లులోని రాంనుంతల పెద్ద తండాలో సర్వేను పర్యవేక్షిస్తున్న మండల ప్రత్యేక అధికారి ఆదిలక్ష్మి



మాడ్గుల : గిరికొత్తపల్లి గ్రామంలో సర్వే చేస్తున్న పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి



అవగాహన సదస్సులో పాల్గొన్న ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, నాగోల్ సీఐ సూర్యానాయక్ తదితరులు

## సైబర్ నేరాలను అరికట్టాలి

**ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య**


పెద్దఅంబర్‌పేట, నవంబర్ 6: వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, వాటిపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరిగా ఉండాలని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య అన్నారు. సైబర్ జాగృత్ దివస్ సందర్భంగా రాచకొండ కమిషనరేట్ నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రేయాస్ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులకు బుధవారం సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కృష్ణయ్య, నాగోల్ సీఐ సూర్యనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ కృష్ణయ్య మాట్లాడుతూ.. సైబర్ నేరాల తగ్గుదల, డ్రగ్స్ నియంత్రణ కోసం టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, టీజీ యాంటీ నార్కోటిక్ బ్యూరోలను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ప్రతి రోజు ప్రతి కాలనీలో సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సైబర నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్, సైబర్ నేర రహిత సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రేయాస్ కాలేజీ ప్రతినిధులు, నాగోల్ పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 6: పెద్దఅంబర్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డెల్ టెక్నాలజీస్ సహకారంతో లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బుధవారం విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించారు. డిజిటల్ ప్రపంచంలో విద్యార్థులు సురక్షితంగా ఎలా ఉండాలో పలు సూచనలు చేశారు. నగరంలోని డెల్ కంపెనీలో సైబర్ సెక్యూరిటీ సెషన్స్ నిర్వహించి పలువురు విద్యార్థులకు శిక్షణ సైతం ఇచ్చారు. ప్రతిభచాటిన విద్యార్థినులకు సైకిళ్లు, బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు పరిష్కరించాలి



అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 6 : మండల కేంద్రంలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా సీపీఐ కౌన్సిల్ సభ్యుడు కేతరాజు నర్సింహ, కాలనీశాఖ ఇన్‌చార్జి యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు వినతి పత్రం సమర్పించారు. కాలనీలోని 70, 182, 186, 169, 181, 165, 145,143 బ్లాక్‌ల వద్ద డ్రైనేజీల్లో చెత్త చేరడంతో డ్రైనేజీ మురుగంతా రోడ్లపై ప్రవహిస్తున్నదని తెలిపారు. డ్రైనేజీల్లో చేరిన మట్టి, చెత్తాచెదారాన్ని తొలగించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఐతరాజు భిక్షపతి, బీవోసీ గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌సాగర్, అధ్యక్షుడు సాయిలు, వాసిరెడ్డి లక్ష్మీ, మహిళా సమాఖ్యశాఖ కార్యదర్శి చందన, అధ్యక్షురాలు లక్ష్మి, జంగయ్య, లక్ష్మి, కాలనీవాసులు ఉన్నారు.

## ఎల్ ఈడీ బల్బుల అందజేత



మండలంలోని మాల్ గ్రామానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నిధులతో 28ఎల్ఈడీ బల్బులను అందజేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వీరివెంట కాంగ్రెస్ నాయకులు శేఖర్, మురళి, జహంగీర్, గోపాల్, గాలయ్య, బాలరాజు ఉన్నారు.

- యాచారం, నవంబర్6


## హమాలీ సంఘం నూతన కార్యవర్గం



కార్యవర్గ సభ్యులతో సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య

కడ్తాల్, నవంబర్ 6: మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో మండల హమాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పెంటయ్య, ఉపాధ్యక్షులుగా కృష్ణయ్య, పార్వతి జనార్ధన్, కృష్ణయ్య, బి.జంగయ్య, కోశాధికారిగా వెంకటేశ్, సహాయ కార్యదర్శులుగా వెంకటేశ్, జంగయ్య, సలహాదారులుగా రమేశ్, మల్లేశ్, పెంటయ్య, లింగయ్య, శ్రీను, కృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీరేశ్‌కుమార్



ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 6 : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమనాయకులు బోసుపల్లి వీరేష్‌కుమార్‌ను బుధవారం ఉద్యమకారులు నియమించారు. ఈ సందర్భంగా వీరేష్‌కుమార్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో ముఖ్యభూమిక పోషించిన ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం సరైన న్యాయం చేయాలని ఆయన కోరారు.

## నజ్దిక్‌సింగారంలో పశువైద్య శిబిరం

యాచారం, నవంబర్6: మండలంలోని నజ్దిక్ సింగారం గ్రామంలో పశువుల ఆరోగ్యం, సంతానోత్పత్తి శిబిరాన్ని పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పశువులకు పశువైద్యాధికారిణి రేఖ, వైద్యుడు శేఖర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో మొత్తం 57గైనిక్ కేసులను వైద్యులు గుర్తించారు. ఇందులో 36ఆవులు, 11గేదెలు, 10దూడలకు చికిత్స అందించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారిణి రేఖ మాట్లాడుతూ.. పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు ఉన్నారు.



పశువులకు వైద్య పరీక్షలు చేస్తున్న పశువైద్యాధికారిణి రేఖ

## సమస్యల పరిష్కారానికి కృషి

షాద్‌నగర్, నవంబర్6: షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలతో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలు సీఎంఆర్ఎఫ్, ఎల్‌వోసీ సేవల కోసం తమ కార్యాలయాల్లో సంప్రదించాలని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకువచ్చినా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## బ్యాగుల పంపిణీ



చేవెళ్లటౌన్, నవంబర్ 6: చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు చేవెళ్ల గ్రామానికి చెందిన న్యాయవాది రామకృష్ణ సహకారంతో సమకూర్చిన బ్యాగులను చేవెళ్ల సీఐ శ్రీధర్ భూపాల్ అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేందర్, ప్రశాంత్, అండన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

షాబాద్, నవంబర్ 6: అక్రమంగా విక్రయిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. షాబాద్ సీఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...బుధవారం మండలంలోని సర్దార్‌నగర్ గ్రామంలో రేషన్ బియ్యం విక్రయిస్తున్నారని సమాచారం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి వెళ్లి సోదాలు నిర్వహించి 35క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బియ్యం విక్రయిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మొయినాబాద్, నవంబర్ 6: గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలోని ముస్తఫాహిల్స్‌లో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పురుషుడిగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## బైక్ అదుపు తప్పి విద్యార్థి మృతి

మొయినాబాద్, నవంబర్ 6 : బైక్ అదుపు తప్పి స్తంభాన్ని ఢీకొని తలకు బలమైన గాయాలు కావడంతో విద్యార్థి మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం అర్ధరాత్రి హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై హిమాయత్‌నగర్ చౌరస్తాలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండలం పత్తికుంట గ్రామానికి చెందిన వంశీ మొయినాబాద్‌లో నివసిస్తూ చదువుకుంటున్నాడు. మంగళవారం రాత్రి అతడి స్నేహితులు శ్రీకర్, మధుతో కలిసి బైక్‌పై అజీజ్‌నగర్ గేట్ వద్ద హోటల్‌లో భోజనం చేయడానికి ఒకే బైక్ మీద వెళ్లారు. హిమాయత్‌నగర్ గేట్ సమీపంలో బైక్ అదుపు తప్పి ఇనుప స్తంభానికి ఢీకొట్టారు. వంశీ తలకు బలమైన దెబ్బలు తగలడంతో వెంటనే నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లుగా నిర్ధారించారు. శ్రీకర్, మధుకు తీవ్ర గాయాలు కాగా, నగరంలోని ఉస్మానియా దవాఖానలో ఉకిత్స పొందుతున్నారు. మృతుడి మేన మామ సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## విరాళం అందజేత

చేవెళ్లటౌన్, నవంబర్ 6: మండల కేంద్రంలో నిర్మిస్తున్న మల్లన్న స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి చేవెళ్ల గ్రామానికి చెందిన రమణారెడ్డి రూ.30వేలను దేవాలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతను కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.